

ఎస్సారెస్పీ కాలువ పక్కన నిర్మించిన పంప్‌హౌస్

ఎత్తిపోతల ఉత్తదేనా?

కొనాయమాకుల ప్రాజెక్టుకు గ్రహణం

- రూ.43కోట్లతో ప్రాజెక్టు రూపకల్పన
- 14వేల ఎకరాలకు సాగు నీరందించడమే లక్ష్యం..
- ఇప్పటికే రూ.36కోట్ల వరకు ఖర్చు?
- ఆరేళ్లయినా పూర్తికాని నిర్మాణ పనులు
- అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం

గీసుగొండ, జనవరి 23: కోట్లాది రూపాయలతో చేపట్టిన కొనాయిమాకుల ఎత్తిపోతల ప్రాజెక్టు నత్తన డకన సాగుతుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రూ.43 కోట్లతో చేపట్టిన పనులు ఆరేళ్లనా పూర్తికావడం లేదు. ఆరేళ్లుగా ప్రాజెక్టు నుంచి చుక్కనీరు రాకపోవడంతో రైతులు మండి పడుతున్నారు. 14,500 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టు పనులకు 2017 జూన్ 4 అప్పటి డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన జరిగిన కొద్దినెలల తరువాత అప్పటి భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు కూడా పనుల పురోగతిని పరిశీలించి పనులు త్వరితగ తిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఆ తరువాత అప్ప టి ఎమ్మెల్యే ధర్మారెడ్డి పలుమార్లు సమీక్షలు జరిపి వచ్చే దసరా, సంక్రాంతి, ఉగాదికి సాగు నీరందిస్తా మంటూ ఆరేళ్ల నుంచి రైతులకు హామీలు ఇస్తూ వచ్చారు. అయినప్పటికీ ఇంత వరకు ఎత్తిపోతల పను లు పూర్తికాలేదు. గీసుగొండ మండలంలోని పలు గ్రామాల పరిధిలో ప్రధాన ఎస్సారెస్పీ కాలువతో పాటు, డీబీఎం 38, డీబీఎం 40(తీగెలవేణి) కాలువలు ప్రవహిస్తున్నప్పటికీ రైతులకు సాగునీటి కష్టాలు తప్పటం లేదని రైతులు వాపోతున్నారు.

2009లోనే అంకురార్పణ..

కొనాయిమాకుల ఎత్తిపోతల పథకానికి మొదటగా 2009 ఫిబ్రవరిలో అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శంకు స్థాపన చేశారు. ఇదే మండలంలోని మనుగొండ సమీ పంలోని రంగసముద్రం చెరువు వద్ద ఒక టీఎంసీ నీటి సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మించి, అక్కడి నుంచి నీటిని పైపులైన్ ద్వారా ఎత్తు ప్రదేశమైన కొనాయి మాకుల వద్దకు తరలించి అక్కడి నుంచి కాలువల ద్వారా సాగు నీరందించేందుకు రూ.49 కోట్లతో అప్ప ట్లో ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. భూ సేకరణకు, పైపులైన్ నిర్మాణానికి మొదటగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10 కోట్లు విడుదల చేసింది. ఆ నిధులతో కొంతవరకు భూసేకరణ, కాలువ నిర్మాణం, గ్రావిటీ పైపులైన్ నిర్మాణం చేశారు. ఆ తరువాత నిర్మాణం ఆగిపోయింది.

ప్రాజెక్టు డిజైన్ ఇలా..

కొనాయిమాకుల వద్ద గల ఎస్సారెస్పీ ప్రధాన కాల్వకు సమాంతరంగా 16.5 మీటర్ల వ్యాసం, 18మీటర్ల లోతుతో పంప్‌హౌస్ నిర్మాణం చేశారు. ఇందులో 3 విద్యుత్ హైపవర్ మోటార్‌లను ఏర్పాటు చేసి నీటిని ఎత్తిపోసేలా డిజైన్ చేశారు. కొనాయిమాకుల వద్ద డీబీఎం 40(తీగెలవేణి) సమీపంలో కాకతీయ ప్రధాన కాలువ పక్కనే ఎత్తిపోతల పంప్‌హౌస్‌ను నిర్మించారు. ఎస్సారెస్పీ ప్రధాన కాలువలోకి నీరు ప్రవహిస్తున్నప్పుడు కాలువకు అనుకొని ఉన్న పంప్‌హౌస్‌లోకి నీరు చేరుతుంది. ఆ తరువాత పంప్‌హౌస్‌లోని నీటిని 1.2 మెగావాట్ల హైపవర్ 3 మోటార్‌ల ద్వారా లిఫ్ట్‌చేసి హైప్రెజర్ పైపుల్లోకి పంపిస్తారు. అక్కడి నుంచి కాలువలోకి నీరు చేరి ఉపకాలువల ద్వారా సాగునీరు పంట పొలాలకు అందుతుంది. దీంతో పాటు ఉపకాలువలు ద్వారా చెరువులు, కుంటలను కూడా నింపుతారు.



ఎస్సారెస్పీ కాల్వ నుంచి నీరు పంప్‌హౌస్ లోకి వెళ్లే మార్గం

రీ డిజైన్ చేయించిన ధర్మారెడ్డి

ప్రత్యేక తెలంగాణ ఏర్పడి టీఆర్‌ఎస్(బీఆర్‌ఎస్) ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎత్తిపోతల ప్రాజెక్టుకు అప్ప టి ఎమ్మెల్యే ధర్మారెడ్డి రీ డిజైన్ చేయించారు. రిజర్వాయర్ లేకుండానే కొనాయిమాకుల వద్ద ఎస్సా రెస్పీ కాలువ పక్కనే పంప్‌హౌస్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి చిన్నకాలువ ద్వారా సాగునీరు అందించేలా రూ.43 కోట్ల ప్రతిపాదనలతో అధికారు లు కొత్త డిజైన్ చేశారు. అప్పటి ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఈ ఎత్తిపోతల పథకం నూతన డిజైన్‌కు 2017లో శంకుస్థాపన చేసి 6 నెలల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించా రు. దీని ద్వారా 14.5 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. అయినప్పటికి ఇప్పటి వరకు పనులు పూర్తికాక పోవడంతో రైతులకు చుక్క నీరు అందలేదు. కాగా, పంప్‌హౌస్ నిర్మాణ సమయంలో సెంట్రింగ్ కుప్పకూలింది. దీంతో కొద్ది నెలలు విచారణ పేరుతో పనులు నిలిచిపోయాయి. అనంతరం స్లాబ్‌కు బదులు రేకులను ఏర్పాటు చేశారు. కాగా ఇప్పటి వరకు వివిధ దశల్లో రూ.26కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు చెపుతున్నారు. అయినప్పటికి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సెప్టెంబరు వరకు పూర్తి

రామకృష్ణ, డీఈ, ఎస్సారెస్పీ

సెప్టెంబరు నెలాఖరు వరకు ఎత్తి పోతల ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిచేసి పంప్‌హౌస్ లో విద్యుత్ మోటార్‌లను బిగించి ట్రయల్ రన్ చేస్తాం. కాలువల నిర్మాణానికి మరి కొన్ని ఎకరాలను సేకరించాల్సి ఉంది. పిల్ల కాలువల కోసం 240 ఎకరాలు అవసరం ఉంది. వరంగల్ ఆర్డీవో ప రిధిలో 180 ఎకరాలు, నర్సంపేట ఆర్డీవో పరిధిలో 60 ఎకరాల సేకరిం చాలి. భూముల ధరలు పెరగడం, నిధుల విడుదలలో జాప్యంతో పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి.

ఇప్పటికే రూ.36కోట్లు ఖర్చు..

ప్రాజెక్టు కోసం రెండు ప్రభుత్వాలలో మొత్తం రూ.36కోట్లు ఖర్చు పెట్టినట్లు సమాచారం. దశాబ్ద కాలంగా కోట్ల రూపాయల డబ్బులు ఖర్చు చేశారు కానీ సాగునీరు మాత్రం అందటం లేదని రైతులు మండిపడుతు న్నారు. ఎత్తిపోతల ప్రాజెక్టు కాంట్రాక్టర్‌లకు దోచిపెట్టేలా ప్రాజెక్టు మారిందని రైతులు ఆరోపిస్తున్నారు. కాలువ నిర్మాణం కోసం 160 ఎకరాల భూసేకరణ పూర్తి చేయగా, మరిన్ని ఎకరాలను సేకరించా ల్సింది ఉందని అధికారులు చెపుతున్నారు. ప్రాజెక్టు పూర్తి అయితే గీసుగొండ మండలంలో 7,800 ఎకరాలకు, సంగెం మండలంలో 2,200 ఎకరాలకు, దుగ్గొండి మండలంలో 4,500 ఎకరాల సాగునీరు అందనుందని అధికారులు అంటున్నారు. ఇప్పటికైనా పనులు పూర్తిచేసి సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు.



వరంగల్ చౌరస్తాలో షాపింగ్ మాల్‌ను కూల్చివేస్తున్న సిబ్బంది

అక్రమ నిర్మాణాలపై బల్దియా కొరడా

- వరంగల్‌లో ఆక్రమణల తొలగింపు

మట్టెవాడ(వరంగల్), జనవరి 23: అక్రమ నిర్మాణాలపై కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు. మంగళవారం వరంగల్ చౌరస్తాలోని ఓ షాపింగ్ మాల్ వ్యాపార సముదాయాన్ని ఎక్స్‌కవేటర్లతో మొదటి అంతస్తును కూల్చివేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు నిర్మించడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. భవన యజమాని ఆకారపు హరీష్ సిల్ట్ ప్లస్-3 అంతస్తులకు పర్మిషన్ తీసుకుని గ్రౌండ్ ఫ్లోర్ పార్కింగ్‌కు విడిచిపెట్టకుండా అందులో వ్యాపారం నిర్వహిస్తున్నాడు. సెట్ బ్యాక్ నిబంధనలు పాటించలేదని పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించలేదు. ఈనెల జనవరి 3న యజమానికి ఫైనల్ నోటీసు జారీ చేశారు. అయినా ఎలాంటి సమాధానం ఇవ్వకపోవడంతో 2019 చట్ట ప్రకారం అక్రమ నిర్మాణం, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాన్ని కూల్చి వేసినట్లు సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు. అలాగే భవనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

ఆక్రమణల తొలగింపు..

వరంగల్ స్టేషన్ రోడ్డు, జేపీఎన్‌రోడ్డు, ఎంజీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను బల్దియా సిబ్బంది మంగళవారం తొలగించారు. ర్యాంప్‌లను తొలగించారు. బల్దియా డీఆర్‌ఎఫ్ సిబ్బంది, టౌన్ ప్లాన్ సి బ్బంది, సిటీ ప్లానర్ వెంకన్న, డీసీపీ ప్రకాష్‌రెడ్డి, ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు బషీర్, సుష్మా, టీపీబీవో అవినాష్‌తో పాటు మట్టెవాడ, ఇంతేజార్‌గంజ్ పోలీసులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు..

- కార్పొరేషన్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

వరంగల్ మహా నగరంలో బిల్డర్లు, అపార్ట్‌మెంట్ నిర్మాణదారులు, వాణిజ్య సముదాయ నిర్మాణాలు, గృహ నిర్మాణాలు నిర్మించే వారు నిబంధనల మేరకు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని కమి షనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ధ్రువీకరించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలను చేపట్టాలన్నారు. సెల్లార్లు, స్టిల్ట్‌లో కేవలం పార్కింగ్ కోసం మాత్రమే వినియోగించాలన్నారు. భవన నిర్మాణం పూర్తయిన తర్వాత ఆక్యుపెన్సీ సర్టిఫికేట్‌ను పొందాలన్నారు. నిబంధనలకు విరు ద్ధంగా ఎవరు నిర్మాణాలు చేపట్టిన కూల్చివేస్తామన్నారు. ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎన్నికల యాప్‌పై నోడల్ అధికారులకు శిక్షణ

వరంగల్ కలెక్టరేట్, జనవరి 23: ఎన్నికల అధికారులకు ఈఎస్‌ఎంఎస్ యాప్‌పై జిల్లా ఎన్నికల నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమంపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. కలెక్టర్, ఇతర అధికారులు కాన్ఫరెన్స్‌లో పాల్గొనగా కేంద్ర ఎన్నికల సంఘం అధికారి సంతోష్ ప్రతారియా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే సామగ్రిని పట్టుకొని ఆ వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేసే విధానం, వాహనాలను తనిఖీ చేసే పద్ధతిపై జిల్లాలోని ఫ్లైయింగ్ స్క్వాడ్ ఎస్‌ఎస్‌టీ అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ పి.ప్రావీణ్య నోడల్ అధికారులు, ఏఈ ఆర్‌వోలు, ఎఫ్‌ఎస్‌టీ బృందాలకు పలు సూచనలు చేశారు. గత ఎన్నికల్లో పని చేసిన వారు కొత్తగా ఎవరైనా యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారా వారికి లాగిన్ ఇ వ్వాలని ఈడీఎం రాజ్‌కుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ బి.విశ్వనారాయణ, అధికారులు పశుసంవర్ధక శాఖ జేడీ బాలకృష్ణ, సహకార శాఖ అధికారి సంజీవరెడ్డి, మార్కెటింగ్ శాఖ అధికారి ప్రసాద్‌రావు, శిశు సంక్షేమ శాఖ అధికారి మాచర్ల శారద పాల్గొన్నారు.

- వరంగల్ జిల్లా రెవెన్యూ అధికారుల సంఘానికి చెందిన 2024 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ పి.ప్రావీణ్య మంగళవారం ఆవిష్కరించారు. కలెక్టర్‌క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్‌డీవో వాసుచంద్ర, వరంగల్ కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, హనుమకొండ కలెక్టరేట్ ఏవో కుసుమ సత్యనారాయణ, ఎన్నికల సూపరింటెండెంట్ విశ్వనారాయణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

మహిళా ఏఈఈకి వేధింపులు

- కేయూ ఎస్సై అనిల్‌పై కేసు నమోదు



హనుమకొండ క్రైం/నయీంనగర్, జనవరి 23 : ఓ మహిళా ఉద్యోగినిని వేధింపులకు గురిచేసిన విషయంలో కేయూ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ జి.అనిల్‌పై సుబేదారి పోలీస్‌స్టేష న్‌లో మంగళవారం రెండు కేసులు నమోదు అయ్యాయి. సీఐ అబ్దుల్ షూకూర్ తెలి పిన వివరాలు ఇలా ఉన్నాయి...

గత నెల 3వ తేదీన అసెంబ్లీ ఎన్ని కల ఓట్ల లెక్కింపును వరంగల్‌లోని ఏనుమాముల మార్కెట్‌లో నిర్వహించారు. ఎన్నికల విధుల్లో భాగంగా కేయూ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పని చేస్తున్న జి.అనిల్ అక్కడ డ్యూటీ చేశాడు. ఆ సందర్భంగా అక్కడే విధుల్లో వున్న ఇరిగేషన్ శాఖకు చెందిన ఓ మహిళా ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్)తో పరిచయం పెంచుకున్నాడు. ఆమె నుంచి సెల్ నెంబర్ తీసుకున్నాడు. అప్పటి నుంచి ఆమెకు తరచూ ఫోన్ చేయడం, వాట్సప్, ఇన్‌స్టాలో మెస్సేజ్‌లు పంపడం మొదలుపెట్టాడు. మహిళా ఏఈఈ చింతగట్టులోని ఆఫీసుకు వెళ్తుండగా

మిగతా 6వ పేజీలో..

పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం..

- ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ

వరంగల్ సిటీ/గీసుగొండ, జనవరి 23: పార్టీ బలోపేతం కోసం సమష్టిగా పని చేద్దామని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ధర్మారంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రవికుమార్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు జిల్లా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, బీజేపీ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడి పనిచేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందనడానికి తన నియామకమే నిదర్శనమన్నారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని రవికుమార్ హామీ ఇచ్చారు. రామమందిరాన్ని నిర్మిం చడంలో ప్రముఖ పాత్ర పోషించిన పార్టీకి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యత తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న గంట రవికుమార్

కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, పదాధికారులు, మండల, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మహాజాతర పనుల్లో అలసత్వం వద్దు

- జాప్యం చేస్తే చర్యలు తప్పవు
- అధికారులపై గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ ఫైర్
- మేడారంలో పలు శాఖల పనితీరుపై సమీక్ష

మేడారం(ములుగు), జనవరి 23 : మహాజాతర పనుల్లో అధికారు లు అలసత్వం వహిస్తే సహించేది లేదని గిరిజన సంక్షేమ శాఖ కార్య దర్శి ఎ.శరత్ అన్నారు. ఆయా పనుల్లో జాప్యమవుతోందని, తీరు మా ర్చుకోకపోతే చర్యలు తప్పవని పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, ఐటీడీఏ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడారంలో ఆయన గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఇ.వెంకటనర్సింహరెడ్డి, ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మంగళవారం పర్యటించారు. వనదేవతల మహాజాతర జరగనున్న నేపథ్యంలో అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు.

మేడారంలోని సమ్మక్క భవనంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని జాతర శాశ్వత, తాత్కాలిక పనుల పురోగతిపై సమీక్షించారు. పనుల్లో జాప్యం జరుగుతోందని, వేగవంతం చేసి ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జాతరకు ముందస్తుగా మేడారానికి వస్తున్న భక్తులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలన్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పార్కింగ్ స్థలాల్లో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సైన్ బోర్డులు, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్కింగ్ స్థలంలో ఎన్ని వాహనాలను పార్కింగ్ చేయొచ్చో తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మేడారం దుకాణాలు, స్టాల్స్ వద్ద డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేప ట్టాలని అన్నారు. ముందస్తుగా వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొ ని ఆయా పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జంపన్నవాగు లో లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ఇసుక లెవలింగ్ పనులను పటిష్ఠంగా చేపట్టాలని ఆదేశించారు. జాతర పరిసరాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. గత జాతరల్లో చోటుచేసుకున్న సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు నిరంతరం వైద్య సేవలు అందించాలన్నారు. అత్యవసర వైద్యం కోసం వీలైనంత ఎక్కువ సంఖ్యలో మినీ అంబు లెన్సులను సిద్ధంగా ఉంచాలన్నారు. భక్తుల సౌకర్యాల కల్పనలో రాజీపడొద్దని, అన్ని పనులూ నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని ఆదే శించారు. ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పేలా మేడారం మహాజాతరను ఘనంగా నిర్వహించాలన్నారు. దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు మధుర జ్ఞాపకాలు గుర్తుండిపోయేలా పకడ్బం దీ ఏర్పాట్లను చేపట్టాలన్నారు.



జంపన్నవాగులో భక్తుల సౌకర్యాలను పరిశీలిస్తున్న శరత్

గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి మాట్లాడుతూ మహాజాతరను విజయవంతం చేయడానికి ఎవరికి కేటాయించిన పనులను వారు సమర్థంగా చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. పోలీసు శాఖతో సమన్వయంగా బందోబస్తు వ్యవస్థను పటిష్ఠంగా చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు టీమ్‌వర్క్ చేసి జాతరను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ములుగు ఎస్పీ శబరీశ్, ఐటీడీఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్లు శ్రీజ, వేణుగోపాల్, డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్, ఓఎస్డీ అశోక్‌కుమార్, పలు శాఖల అధికారులు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

కోటలో గణతంత్ర వేడుకలు
ఖుష్‌మహల్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో 6

బహుజన రాజ్యస్థాపనే లక్ష్యం

ఆర్‌పీఐ రాష్ట్ర సమన్వయ కర్త జన్ను సాంబయ్య



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆర్‌పీఐ నేతలు

వడ్డెపల్లి, జనవరి 23: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను సంఘటిత పరిచి బహుజన రాజ్యాన్ని స్థాపించడమే పార్టీ లక్ష్యమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ) రాష్ట్ర సమన్వయ కర్త జన్ను సాంబయ్య అన్నారు. మంగళవారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర సదస్సు కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. పేదలందరికీ విద్య, వైద్యం ఉచితంగా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సొంత ఇల్లు, స్థలం లేని ప్రతీ కుటుంబానికి మూడు గుంటల స్థలం కేటాయించి ప్రభుత్వమే ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. ఆర్‌పీఐ నేత బొజ్జాతారకం సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈనెల 28న హనుమకొండలో నిర్వహించే ఆర్‌పీఐ రాష్ట్ర సదస్సులో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో సామాజిక, రాజకీయ విశ్లేషకుడు సాయిని నరేందర్, ఆర్‌పీఐ నేతలు సింగారపు అరుణ, మైదం జైపాల్, రాచకొండ ప్రవీణ్‌కుమార్, భవాని ప్రసాద్, కూనూరు రంజిత్‌గౌడ్, అన్వేష్, సాంబశివరాజు, సాగర్, రాజు, గణేష్, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పులిపిరికి అరుదైన చికిత్స

▸ ఆకుపసరుతో నిమిషాల్లో తొలగింపు



పులిపిర్లపై చికిత్స చేస్తున్న దృశ్యం

వరంగల్ జిల్లా, జనవరి 23: పులిపిర్లకు వడియార మల్లికార్జున (విశిష్ట పురస్కారం మరియు జాతీయస్థాయిలో "వైద్యశ్రీ" అవార్డు గ్రహీత) అరుదైన చికిత్స నందిస్తున్నారు. ఆకు పసరుతో నిమిషాల్లో శరీరంపై ఉన్న పులిపిర్లు తొలగిస్తామంటున్నారు. వరంగల్ జిల్లా, హన్మకొండలోని నక్కలగుట్ట, హోటల్ హరిత కాకతీయ, హన్మకొండ నందు ఆయన పులిపిర్లకు చికిత్స అందిస్తున్నారు. ఈ నెల 23, 24, 25, తేదీల్లో మూడు రోజుల పాటు వాటికి చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం పలువురికి పులిపిర్లు తొలగించారు. సాధారణంగా మనిషిలో 7 రకాలుగా ఈ పులిపిర్లు కనిపిస్తాయన్నారు. ఏ రకమైన పులిపిరి నైనా సరే తాము సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది తక్షణమే తొలగిస్తామన్నారు. అనంతరం అదే పొడి మళ్లీ పులిపిరి తొలగించిన ప్రదేశంలో అద్దుతామన్నారు. బుధ, గురువారం రెండు రోజుల్లో మాత్రమే వైద్యం అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 9849628485 నెంబర్లులోని సంప్రదించాలన్నారు.





ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పీవీఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
ఆట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్2 నోవ - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్

నకిలీ 'పోచంపల్లి'!

పోచంపల్లి ఇక్కత్ పేరిట ప్రింటింగ్ చీరలు

భూదాన్‌పోచంపల్లిలో విజిలెన్స్ తనిఖీలు

200 ప్రింటింగ్ చీరలు సీజ్

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన


వస్త్ర దుకాణాల్లో తనిఖీ నిర్వహిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటేశం

భూదాన్‌పోచంపల్లి, జనవరి 23: పోచంపల్లి ఇక్కత్ పేరిట విక్రయిస్తున్న 200 ప్రింటింగ్ చీరలను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రూ.30వేల విలువైన చీర రూ.1,200, రూ.7 వేల విలువైన చీర రూ.300కే విక్రయిస్తున్నట్లు గుర్తించారు. పోచంపల్లి ఇక్కత్ బ్రాండ్ పేరుతో నకిలీ పట్టు చీరలు అమ్ముతున్నారనే ఫిర్యాదుతో తెలంగాణ ఎన్‌ఫోర్స్‌మెంట్, హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశం ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు యాదాద్రి జిల్లా భూదాన్‌పోచంపల్లిలోని వస్త్ర దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. సూరత్ తదితర ప్రాంతాల నుంచి ప్రింటింగ్, పవర్‌లూమ్ మిల్లులపై తయారైన వస్త్రాలను చేనేత వస్త్రాలుగా, పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలుగా విక్రయిస్తున్న దుకాణదారులకు నోటీసులు జారీ చేసి వారి నుంచి వస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ - ఏకేఎల్‌బీ హ్యాండ్లూమ్ మార్కెట్‌లోని పలు వస్త్ర దుకాణాలను పట్టణంలోని ప్రధాన రహదారిపై గల మరికొన్ని వస్త్ర దుకాణాలపై దాడులు జరిపి నకిలీ చీరలు, ప్రింటింగ్ చీరలు, మిల్లు వస్త్రాలను సీజ్ చేశారు. పట్టణంలోని 12 దుకాణాల నుంచి సుమారు 200 ప్రింటింగ్ చీరలను స్వాధీనం చేసుకున్నారు. చేనేత రిజర్వేషన్ యాక్ట్‌ను ఉల్లంఘించడంతో పాటు పోచంపల్లి ఇక్కత్ చీరల డిజైన్లను ప్రింటింగ్ చేసిన వస్త్రాలను విక్రయించడం నేరమని వెంకటేశం చెప్పారు. చేనేత రక్షణ చట్టం సెక్షన్-6 కింద వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. జియోగ్రాఫికల్ ఇండికేషన్ యాక్ట్-జీఐఏ (పేటెంట్ హక్కులు) కలిగిన పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ వస్త్రాల డిజైన్లను కొందరు బడా మిల్లు వ్యాపారులు ప్రింటింగ్ చేసి అతి చౌక ధరకు విక్రయిస్తూ తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఇటీవల భూదాన్‌పోచంపల్లి సందర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు చేనేత కార్మికులు విన్నవించుకున్నారు. ఇదే సమస్యపై 'పేటెంట్‌కు పోటు.. చేనేతకు చేటు' శీర్షికన ఈ నెల 15న 'ఆంధ్రజ్యోతి'లో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. నకిలీ చీరల విక్రయాలను నియంత్రించాలని తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెంకటేశం చెప్పారు.

అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తారు

భువనగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో నెగ్గిన తీర్మానాలు

- అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రవేశపెట్టిన కౌన్సిలర్లు
- కొత్తగూడెంలో అవిశ్వాసానికి కలెక్టర్‌కు వినతి పత్రం
- మీర్‌పేటలోనూ తీర్మానం ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)


యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మునిసిపాలిటీలో అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తిన కౌన్సిలర్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునిసిపల్ రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. భువనగిరి జిల్లా భువనగిరి, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో మంగళవారం పెట్టిన అవిశ్వాస తీర్మానాలు నెగ్గాయి. భువనగిరి మునిసిపాలిటీలో మొత్తం 35 మంది కౌన్సిలర్లు ఉండగా, స్థానిక ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 15, కాంగ్రెస్‌కు 11, బీజేపీకి 7, ఇతరులు ఇద్దరు గెలిచారు. ప్రస్తుతం బీఆర్ఎస్ తరఫున 20, కాంగ్రెస్ నుంచి 9, బీజేపీ నుంచి ఆరుగురు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అవిశ్వాస తీర్మానానికి వీరిలో 31 మంది హాజరయ్యారు. తీర్మానాన్ని బలపరుస్తూ అంతా (బీఆర్ఎస్ 16, కాంగ్రెస్ 9, బీజేపీ 6) చేతులెత్తారు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. సమావేశానికి చైర్మన్, వైస్‌చైర్మన్‌తోపాటు వారికి మద్దతుదారులైన ఇద్దరు బీఆర్ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. వ్యక్తిగత కారణాల పేరిట తీర్మానానికి ముందే చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య తమ పదవులకు రాజీనామా చేశారు. అలాగే, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపల్ చైర్మన్ జయబాబుపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఇక్కడ మొత్తం 15 వార్డులు ఉండగా.. 2020లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఏడుగురు, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, సీపీఎం నుంచి ఒకరు గెలుపొందారు. తాజా రాజకీయ పరిణామాల్లో బీఆర్ఎస్ నుంచి ముగ్గురు, కాంగ్రెస్ నుంచి 10 మంది, సీపీఎం నుంచి ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మంగళవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి హాజరైన 13 మందీ చేతులెత్తి మద్దతు తెలిపారు. దీంతో చైర్మన్ జయబాబుపై అవిశ్వాసం నెగ్గినట్లు ప్రిసైడింగ్ అధికారి, హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ప్రకటించారు. ఎన్నికల సంఘం నుంచి అనుమతి వచ్చిన అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని తెలిపారు. భువనగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో చైర్మన్లు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించడం గమనార్హం. ఇక, కొత్తగూడెం మునిసిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని తొలగించేందుకు అవిశ్వాస తీర్మానానికి అవకాశం కల్పించాలని కోరుతూ 22 మంది కౌన్సిలర్లు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ డా. ప్రియాంక అలాకు వినతి పత్రం అందజేశారు. అలాగే, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేటలోనూ అవిశ్వాసానికి రంగం సిద్ధమవుతోంది. 2020లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ నుంచి ముగ్గురు సభ్యులే గెలిచారు. వారిలో ఒకరు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ తరఫున 19 మంది, బీజేపీ తరఫున 16 మంది గెలిచారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముగ్గురు బీఆర్ఎస్, ఒక ఇండిపెండెంట్, మరో బీజేపీ సభ్యుడు కాంగ్రెస్‌లో చేరారు. దాంతో, ఆ పార్టీ బలం ఏడుకు చేరింది. బీజేపీకి ప్రస్తుతం 14 మంది సభ్యులు ఉన్నారు. తాజాగా, కాంగ్రెస్, బీజేపీ సభ్యులు ప్రతిపాదిస్తున్న అవిశ్వాస తీర్మానానికి బీఆర్ఎస్‌లోని మెజారిటీ సభ్యులు కూడా అంతర్గతంగా మద్దతు తెలుపుతున్నట్టు సమాచారం. అవిశ్వాసం నెగ్గితే బీజేపీకి మేయర్, కాంగ్రెస్‌కు డిప్యూటీ మేయర్ పదవి ఇవ్వాలని ఒప్పందం సైతం చేసుకున్నట్టు తెలిసింది.

యువకుడి చేతిలో పేలిన బాణసంచా

నేరేడుచర్లలో అవిశ్వాస తీర్మానం నెగ్గిన తర్వాత బయట కొందరు యువకులు బాణసంచా కాల్చారు. నేరేడుచర్లలోని రాజీవ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త అరిగెల రవి బాణసంచా కాల్చుతుండడంతో పొరపాటున అది చేతిలో పేలడంతో కుడిచేతి వేళ్లు తెగిపోయాయి. ప్రాథమిక చికిత్స అనంతరం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు.

అవిశ్వాసాలకు వ్యతిరేకంగా అప్పీళ్లు

- హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించిన మునిసిపల్ చైర్‌పర్సన్‌లు
- ప్రభుత్వానికి నోటీసులు జారీ



హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తమపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాలను అడ్డుకోవాలని కోరుతూ పలు మునిసిపాల్టీల చైర్‌పర్సన్‌లు, నగరాల మేయర్‌లు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఇప్పటికే సింగిల్ జడ్జి వీరి పిటిషన్‌లను కొట్టేయడంతో ఆ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీళ్లు దాఖలు చేశారు. చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్‌ల ధర్మాసనం ఈ పిటిషన్‌లను మంగళవారం విచారణకు స్వీకరిస్తూ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. తమపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన ప్రక్రియను అడ్డుకోవాలని కోరుతూ సదాశివపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పి. జయమ్మ, జనగాం మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, ఆందోల్‌జోగిపేట మునిసిపల్ చైర్‌పర్సన్ గూడెం మల్లయ్య, ఆలేరు మునిసిపల్ చైర్‌పర్సన్ వి. శంకరయ్య, జవహర్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. పిటిషనర్‌ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్ రెడ్డి వాదనలు వినిపిస్తూ తెలంగాణ మునిసిపాల్టీస్ యాక్ట్ - 2019 సెక్షన్ 37లో అవిశ్వాస తీర్మానాన్ని ఎలా ఆమోదించాలన్న విధానాన్ని పేర్కొనలేదని తెలిపారు. అవిశ్వాస తీర్మాన ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన తదుపరి చర్యల ప్రస్తావన లేదని తెలిపారు. అవిశ్వాస తీర్మాన ప్రక్రియకు సంబంధించిన స్పష్టమైన రూల్స్ ఆమోదం పొందే వరకు అప్పీలుదారులపై అవిశ్వాస తీర్మానం పెట్టడం చెల్లదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మునిసిపాల్టీస్ యాక్ట్ - 1965లోని సెక్షన్ 46కు విరుద్ధంగా కొత్త మునిసిపాల్టీ చట్టంలోని సెక్షన్ 37 ఉందని వివరించారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం వివరణ ఇవ్వాలని పేర్కొంటూ మునిసిపల్‌శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ కం కమిషనర్, మునిసిపాల్టీలు ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్‌లకు నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

ఈ నెలాఖరులోనే

'అసెంబ్లీ సమీక్షలు'

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం

గులాబి బాసును కలిసిన కేటీఆర్, హరీశ్

పార్లమెంట్ స్థానాల సమీక్షపై నివేదిక అందజేత

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షను ఈ నెలాఖరులోనే నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఈ మేరకు కేటీఆర్, హరీశ్‌రావుకు నిర్దేశించారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ సమీక్షలు సోమవారంతో ముగిశాయి. ఈ సమీక్షల్లో పలువురు నేతలు, కార్యకర్తల నుంచి వచ్చిన సలహాలు, సూచనలతో కూడిన నివేదికను ఇద్దరు నేతలు కేసీఆర్‌కు అందించారు. మంగళవారం వారిద్దరూ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌కు వెళ్లి కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ స్థానాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలపై చర్చ జరిగింది. ఈ సమీక్షలను ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించాలని అనుకున్నా దాన్ని ఇంకొంత ముందుకు జరపాలని నిర్ణయించారు. ఈ నెలాఖరు నుంచే వాటిని ప్రారంభించాలని దానికి తగిన కార్యచరణ రూపొందించుకోవాలని కేసీఆర్ సూచించారు. ఈ సమీక్షలు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోనే జరపాలని అనుకున్నారు. కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పార్టీ సీనియర్ నేతలు హాజరవుతారు.

గొర్రెల స్కాం నిందితుడికి

హైకోర్టులో ఎదురుదెబ్బ

- క్వాష్ పిటిషన్ డిస్మిస్

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గొర్రెల పెంపకం స్కాంలో నిందితునిగా ఉన్న మేడ్చల్ జిల్లా పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్య కేశవసాయికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గొర్రెల పెంపకం పథకంలో అవినీతికి పాల్పడ్డారని, అక్రమంగా తప్పుడు ఖాతాల్లోకి నిధులను మళ్లించారంటూ గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయడానికి మంగళవారం హైకోర్టు నిరాకరించింది. ఈ కేసుతో తనకు ఎటువంటి సంబంధం లేదని, గొర్రెల ఫిట్‌నెస్ పరిశీలన, సర్టిఫికెట్‌ల జారీ వంటి తనకు కేటాయించిన విధులను మాత్రమే తాను నిర్వహించానని ఆయన తెలిపారు. నిధులకు సంబంధించిన ఏ బాధ్యతలు తనకు లేవని, అందువల్ల కేసును కొట్టివేయాలని కోరుతూ ఏ-4గా ఉన్న ఆయన హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మాధవీదేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తర ఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ గత ఏడాది ఆగస్టులో లావాదేవీలు జరిగితే అదే ఏడాది డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత కేసు పెట్టారని పేర్కొన్నారు. ఈ కేసులో ఏ-1పై కఠిన చర్యలు తీసుకోవద్దని ఇదే హైకో ర్టు ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో తనకు సైతం అవే ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఏసీబీ తరఫున న్యాయవాది విద్యాసాగర్ రావు వాదనలు వినిపిస్తూ.. గొర్రెల ట్యాగింగ్, లోడింగ్, ఫొటోగ్రఫీ, పోర్టల్‌లో వివరాల నమోదు వంటి విధులకు పిటిషనర్ బాధ్యుడని తెలిపారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. సోమవారం సాయంత్రమే ఈ కేసును ఏసీబీకి అప్పగించినట్టు ప్రభుత్వం పేర్కొందని, ఈ దశలో జోక్యం చేసుకోవడం భావ్యం కాదని పేర్కొంటూ క్వాష్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది.

కాంగ్రెస్‌లో పోటాపోటీ!

లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కసరత్తు ముమ్మరం.. నెలాఖరులో పీఈసీ భేటీ.. 2, 3 పేర్లు కేంద్రానికి

- ఖమ్మం నుంచి అయితే సోనియా.. లేకుంటే నువ్వా.. నేనా?
- రేసులో రేణుకా చౌదరి, పొంగులేటి సోదరుడు, ఇతరులూ
- నల్లగొండ, భువనగిరిల్లో ముగ్గురు నేతల ప్రయత్నాలు
- మల్కాజిగిరి సీటుపై కుసుమ్, మైనంపల్లి, ఇతరులూ ఆశ
- నిజామాబాద్‌లో దిల్ రాజు?
- వరంగల్‌లో అద్దంకి దయాకర్?



హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 నియోజకవర్గాల్లో కనీసం 12 సీట్లు గెలుచుకోవాలన్న లక్ష్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. ఆ దిశగా దీటైన అభ్యర్థుల ఎంపికపై కసరత్తును ముమ్మరం చేసింది. సామాజిక సమీకరణలు, గెలుపు అవకాశాలు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకుని పార్టీ ముఖ్య నాయకులు ప్రాథమికంగా ఒక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. నెలాఖరులో జరిగే ప్రదేశ్ ఎన్నికల కమిటీ(పీఈసీ) సమావేశంలో చర్చించి.. నియోజకవర్గానికి ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున పేర్లను కేంద్ర ఎన్నికల కమిటీకి పంపనున్నట్లు చెబుతున్నారు. వీటిలో ఖమ్మం స్థానానికి పోటీ తీవ్రంగా ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలంటూ ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని కోరుతూ టీపీసీసీ ఇప్పటికే తీర్మానాన్ని ఆమోదించి పంపిన సంగతి తెలిసిందే. ఆరోగ్య పరిస్థితుల రీత్యా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలా.. వద్దా అన్న సందిగ్ధంలో సోనియా ఉన్నట్లు చెబుతున్నారు. పోటీకి ఆమె అంగీకరిస్తే ఖమ్మం నుంచే పోటీ చేయించాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే ఒక స్పష్టతకు వచ్చింది. ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉండాలని ఆమె నిర్ణయించుకుంటే ఇక్కడ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఖమ్మం టికెట్ తనకే దక్కుతుందన్న ధీమాతో కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఉన్నారు. మరోవైపు, తన సోదరుడు ప్రసాద్‌రెడ్డికి ఖమ్మం టికెట్ ఇప్పించుకునేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ వ్యాపారవేత్త వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కని మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్‌రావు, పాలేరు నియోజకవర్గ నేత రాయల నాగేశ్వర్‌రావు తదితరులూ తమవంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక, అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట టికెట్ దక్కని పటేల్ రమేశ్ రెడ్డికి లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ టికెట్ హామీ ఇచ్చారు. ఇక్కడి నుంచి పోటీకి తాను సిద్ధమని మాజీ మంత్రి జానారెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఆయనకు నల్లగొండ టికెట్ ఇస్తే.. రమేశ్ రెడ్డిని భువనగిరి నుంచి పోటీ చేయించే అవకాశం ఉన్న ట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కానీ, భువనగిరి టికెట్‌పైనే ఆశలు పెట్టుకుని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్ రెడ్డి కొద్ది నెలులుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండ, భువనగిరి సీట్లు ఎట్లా సర్దుబాటు చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మల్కాజిగిరి నుంచి టీపీసీసీ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కుసుమ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరిద్దరూ కాకుండా అనూహ్యంగా కొత్త పేర్లు కూడా తెరపైకి వచ్చే అవకాశం ఉంది. దావోస్ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లే ముందు సదరు నేతలు ఆయన్ను కలిసి మల్కాజిగిరి సీటును తమకు కేటాయించాలంటూ కోరారు. ఆ నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉన్న తుమ్మల నాగేశ్వర్‌రావునూ వారు కలిసి అభ్యర్థించారు. హైదరాబాద్ నుంచి టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజారుద్దీన్, పార్టీ నేత ఫిరోజ్ ఖాన్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మహబూబ్‌నగర్ నుంచి ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, ప్రముఖ ఫార్మా కంపెనీ అధినేత ఒకరి పేరు ప్రధానంగా పరిశీలనలో ఉంది. నిజామాబాద్ నుంచి ప్రముఖ సినీ నిర్మాత దిల్‌రాజు పేరు ప్రధానంగా పరిశీలిస్తున్నారు. జహీరాబాద్ నుంచి సురేశ్ షెట్కార్, మహబూబాబాద్ నుంచి కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మహబూబాబాద్ సీటును లంబాడాలకు కేటాయిస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ సీటును ఆదివాసీ నేతకు కేటాయించే అవకాశం ఉంది. ఇక, ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలకు సంబంధించి నాగర్‌కర్నూల్ నుంచి ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, వరంగల్ నుంచి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, పెద్దపల్లి నుంచి గడ్డం వివేక్ కుమారుడు వంశీ పేర్లు ప్రధానంగా పరిశీలిస్తున్నారు.

రేపు బూత్ లెవల్ ఏజెంట్లతో ఖర్గే సమావేశం

లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న కాంగ్రెస్.. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన బూత్ లెవల్ ఏజెంట్లతో గురువారం ఎల్బీ స్టేడియంలో సమావేశం నిర్వహిస్తోంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం జరగనుంది. దీనికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పార్టీ ముఖ్య నేతలూ పాల్గొననున్న ఈ భేటీలో లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై బూత్ లెవల్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశానికి తరలి రావాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం వారికి పిలుపునిచ్చారు.

తెలంగాణలోనే రిచెస్ట్.. రంగారెడ్డి జిల్లా

2,3 స్థానాల్లో హైదరాబాద్, సంగారెడ్డి

తలసరి ఆదాయం ఆధారంగా గుర్తింపు

తెలంగాణ ఎకానమీ -2023 నివేదిక

హైదరాబాద్, జనవరి 23 : రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాగా రంగారెడ్డి జిల్లా నిలిచింది. తెలంగాణ ఎకానమీ-2023 పేరిట రాష్ట్ర ప్రణాళికా విభాగం ఓ నివేదిక విడుదల చేసింది. ఇందులో తలసరి ఆదాయం ప్రకారం రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాల జాబితాను పేర్కొంది. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన జిల్లాల జాబితాలో రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాలు వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నల్లగొండ, మహబూబ్‌నగర్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలు వరుసగా ఆ తర్వాతి స్థానాలు దక్కించుకున్నాయి.

తెలంగాణ ఎకానమీ-2023 ప్రకారం రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ.8,15,996. రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ జిల్లా తలసరి ఆదాయం రూ. 4,03,214. మూడో స్థానంలో నిలిచిన సంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ. 3,08,166గా ఉంది. ఈ గణాంకాల ప్రకారం హైదరాబాద్ వాసుల కంటే రంగారెడ్డి జిల్లా వాసులే ఎక్కువ ఆదాయం ఆర్జిస్తున్నారు. ఐటీ హబ్ కారణంగానే రంగారెడ్డి రిచెస్ట్ జిల్లాగా మారిందని నిపుణులు చెబుతున్నారు. స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జిడిడిపి) పరంగా కూడా తెలంగాణలోని జిల్లాల జాబితాలో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. జిల్లా తలసరి ఆదాయం ఆ ప్రాంతంలోని వ్యక్తుల సంవత్సర సగటు ఆదాయాన్ని తెలియజేస్తోంది. ఇక, తలసరి ఆదాయం ఆధారంగా దేశంలో టాప్-10 ధనిక రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మూడో స్థానంలో ఉంది. ఈ జాబితాలో సిక్కిం మొదటి స్థానంలో ఉండగా.. గోవా రాష్ట్రం రెండో స్థానంలో ఉంది.





బాలుడిని పరామర్శిస్తున్న మేయర్ సుధారాణి

బాలుడిని పరామర్శించిన మేయర్

జీడబ్ల్యూఎంసీ(హనుమకొండ సిటీ), జనవరి 23: వరంగల్ ఎల్బీనగర్‌లో కుక్కల దాడిలో గాయపడి ములుగు రోడ్డులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడిని మేయర్ గుండు సుధారాణి పరామర్శించారు. మంగళవారం మేయర్ ఆస్పత్రికి వెళ్లి బాలుడి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

నగరంలో కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.



అక్రమ కట్టడాలను పరిశీలిస్తున్న సామాజిక కార్యకర్తలు

బీఆర్ఎస్ కార్యాలయ స్థలం అన్యాక్రాంతం

ఇష్టారాజ్యంగా అక్రమ కట్టడాలు

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ప్రజా సంఘాల వినతి

శంభునిపేట, జనవరి 23: రంగశాయిపేటలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం కోసం కేటాయించిన స్థలం అన్యాక్రాంతమవుతోంది. పుల్లయ్యకుంటలో పార్టీ ఆఫీస్ కోసం నాటిఅధికార బీఆర్ఎస్ ప్రభుత్వం ఉర్సు రెవెన్యూ శివారులోని 140, 142 సర్వే నెంబర్‌లోని 4,840 గజాల స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గత సంవత్సరం మేలో పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఇందులో నాటి మంత్రులు కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్‌లతోపాటు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. నగరంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసేలా నాటి తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చొరవ తీసుకున్నారు. భూమిపూజ కొరకు గంటల్లోనే కుంటను పూడ్చి చదును చేశారు. భూమి పూజ అయితే చేశారు కానీ నిర్మాణ పనులు ఇప్పటి వరకు మొదలు పెట్టలేదు.



పార్టీ ఆఫీస్ కోసం భూమి పూజ చేస్తున్న నాటి ఎమ్మెల్యే నరేందర్(ఫైల్)

యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం కేటాయించిన అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. కొందరు ప్రైవేటు వ్యాపారస్థులు పాగా వేసి ఏకంగా గోడలు కట్టి వాడుకుంటున్నారు. ప్రభుత్వ భూమిని పార్టీ కార్యాలయ నిర్మాణానికి ఇస్తే ఆక్రమణలతో అన్యాక్రాంతం చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. పుల్లయ్యకుంట స్థలం కొందరు రాజకీయ నాయకుల అండదండలతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు పత్రాలు సృష్టించి ఇష్టారాజ్యంగా ఆక్రమించుకుంటున్నారనే ఆరోపనలు ఉన్నాయి. ప్రశ్నించే హక్కులు లేకుండా అధికారంలో ఉండే ప్రజాప్రతినిధులతో చేతులు కలుపుతూ అధికారులు మిలాఖత్ అయ్యారనే విమర్శలున్నాయి. పుల్లయ్యకుంట భూముల లొల్లిలో గతంలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు బదిలీలు జరిగాయంటే ఆక్రమణదారులు ఏ స్థాయిలో పేట్రేగిపోతున్నారో తెలిసిపోతోంది.

సామాజిక కార్యకర్తల పరిశీలన

బీఆర్ఎస్ పార్టీ కోసం కేటాయించిన స్థలం ఆక్రమించిన ప్రాంతాన్ని మంగళవారం సామాజిక కార్యకర్త ఎమ్డీ ఫసీ, చెరువుల పరిరక్షణ సమితి బాధ్యులు పెరుమాండ్ల లక్ష్మణ్‌లతోపాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు పరిశీలించారు. ప్రభుత్వ స్థలంలో వెలసిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని రెవెన్యూ అధికారులను కోరారు. విలువైన స్థలం కబ్జా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

కరీమాబాద్, జనవరి 23: ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను స్థాపించి బ్రిటీష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉర్సు సీఆర్‌సీ భవనంలో చంద్రబోస్ విగ్రహానికి కార్పొరేటర్ మరుపల్ల రవి పూలమాలలు వేశారు. కరీమాబాద్ సుభాష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతాజీ ఆదర్శ పరపతి సంఘం, రంగలీలా మైదానం వాకర్స్ అసోసియేషన్, కరీమాబాద్ బొడ్రాయి ప్రతిష్ఠాపన కమిటీ ప్రతినిధులు, సుభాష్ యూత్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు. ఉర్సు ప్రాంతంలోని సుభాష్‌నగర్ ప్రసూతి వైద్యశాల ఎదురుగా ఉన్న నేతాజీ విగ్రహానికి నాయకులు ఆరెల్లి రవి, దాసరి సుధాకర్ ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు.

- పోచమ్మమైదాన్: ఆరెపల్లిలో జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ ఆధ్వర్యంలో చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ బోస్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో బుద్దె సూర్యప్రకాష్, నాగవెల్లి జితేందర్, బూరం ప్రశాంత్, తిప్పరపు శ్రీనివాస్, కమలాపురం జితేందర్ పాల్గొన్నారు. అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్‌బీ) వరంగల్ కమిటీ ఆధ్వర్యంలో ఆటోనగర్ పాఠశాలలో సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌బీ నాయకులు ఫర్కాన్, అఖిల్, యాసిన్, రక్షిత్ పాల్గొన్నారు.
- శంభునిపేట: రంగశాయిపేటలో 42వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కర్ర కుమార్ ఆధ్వర్యంలో కాపువాడలోని నేతాజీ విగ్రహానికి పూల మాలలు వేశారు. ప్రభుత్వ పాఠశాలలో, అరవింద పబ్లిక్ స్కూల్‌లో, జూనియర్ కళాశాలలో నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పంచకం నర్సయ్య, మాజీ కార్పొరేటర్ కొంతం తారమోహన్, ఆవునూరి లక్ష్మీ, శెంకేశి రాధిక, మండల సురేష్, శెంకేశి సాంబయ్య, ఆడప కవిత, అంబటి రమ, చిట్ల రమ్య తదితరులు పాల్గొన్నారు.



ఉర్సు సీఆర్‌సీ భవనంలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రవి



గోవిందరాజుల గుట్ట చంద్రబోసు విగ్రహం నినాదాలు

- గిర్మాజీపేట : 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ నేతాజీ గోవిందరాజుల గుట్ట ప్రాంతంలోని నేతాజీ విగ్రహానికి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో రైల్వే జడ్‌ఆర్‌యుసిసి చింతాకుల సునీల్ కుమార్ స్థానిక నేతాజీ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.
- వరంగల్ కలెక్టరేట్: సంస్కృతాంధ్ర డిగ్రీ కళాశాలలో బోస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.సతీష్, అధ్యాపకులు పరాశరం రంగాచార్యులు, మేకల లింగమూర్తి, పరాశరం జయకృష్ణ, శ్రీధర్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.
- సంగెం: మొండ్రాయిలో సర్పంచ్ గూడ కుమారస్వామి, ఎంపీటీసీ కోనుకటి రాణి మొగిళిలు నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెండ్లి శారద కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ కడుదూరి సంపత్, మడత కేశవులు, చంద్రమౌళి, వీరస్వామి, ప్రశాంత్, శేషాద్రి, యాకయ్య పాల్గొన్నారు.
- మామునూరు: తిమ్మాపురంలోని ఏకశిల యూత్ అసోసియేషన్, లైబ్రరీ ముఖ్య సలహాదారు మేకల సూరయ్య ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేశారు.



ఖుష్‌మహల్ గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో, అధికారులు

కోటలో గణతంత్ర వేడుకలు: ఆర్డీవో

ఖిలావరంగల్, జనవరి 23: గణతంత్ర వేడుకలను ఖిలావరంగల్ కోటలో నిర్వహించనున్నట్లు వరంగల్ ఆర్డీవో వాసుచంద్ర తెలిపారు. మంగళవారం జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్‌తో కలిసి ఖుష్‌మహల్ గ్రౌండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం, తాగునీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని, స్టేజీ ఏర్పాట్లు, నిరంతరం విద్యుత్, అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచాలని, పోలీస్ బందోబస్తు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వర్ రావు, ఏసీపీ బొనాల కిషన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అబీదలి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ పంచకం నర్సయ్య

శంభునిపేట, జనవరి 23: ఇండియన్ బిలియంట్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పోటీలలో రంగశాయిపేట అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు సుతారి రక్షిత, సంకీర్తన, రావుల శివగణేష్, కోట దీపిక, బింగి మయూరి, మునీబా కుద్రత్ ఉల్ ఎయిన్ సూదీ, కందగట్ల భావ్య, ఆకుతోట శ్రీచరణ్‌లు ఎంపికయ్యారన్నారు. ఈనెల 28న ఖమ్మంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

రూ.10, రూ.20 నాణాలు తీసుకోండి

ప్రయాణికులకు రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ బి.రాజ్‌గోపాల్ వినతి

గిర్మాజీపేట, జనవరి 23 : వరంగల్ రైల్వేస్టేషన్‌లో టికెట్ కౌంటర్‌లలో టికెట్లు కొనుగోలు చేస్తున్న సందర్భంలో టికెట్ ధర పోగా, మిగిలిన డబ్బుల కోసం కౌంటర్‌లలో ఇస్తున్న రూ.10, రూ.20 నాణాలను ప్రయాణికులు తీసుకుని రైల్వేకు సహకరించాలని వరంగల్ రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ బి.రాజ్‌గోపాల్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. టికెట్ కౌంటర్‌లలో సిబ్బంది ఇచ్చే నాణాలను కొందరు ప్రయాణికులు తీసుకోవడం లేదని, రూ.10, రూ.20 నోట్లను మాత్రమే ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. నోట్ల కొరత కారణంగా బ్యాంక్ తమకు రూ.10, రూ.20 నాణాలను ఇస్తోందని, వాటినే ప్రయాణికులకు సిబ్బంది చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. రూ.10. రూ.20 నాణాలు చెల్లుబాటులో ఉన్నాయని, ఇదే విషయాన్ని భారతీయ రిజర్వు బ్యాంక్ ప్రకటించిన విషయాన్ని పరిగణలోకి తీసుకుని సిబ్బందికి సహకరించాలని కోరారు.

డ్రగ్ అధికారుల తనిఖీలు

వరంగల్ కలెక్టరేట్, జనవరి 23: ఖిలావరంగల్ ప్రాంతంలో ఓ ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్‌కు చెందిన క్లీనిక్‌ను అధికారులు తనిఖీ చేసి ఫిజీషియన్ వైద్యుడి షాంపిల్స్ మందులను గుర్తించి మంగళారం సీజ్ చేశారు. దాదాపు రూ. 50వేల విలువ గల 40 రకాల మందులను సీజ్ చేసి పీఎంపీ లైసెన్స్‌ను రద్దు చేశారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు వరంగల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎం.అరవింద్‌కుమార్ తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ వరంగల్ జోన్ అధికారి జి. రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

డైరీని ఆవిష్కరించిన ఆర్‌జేడీ



డైరీని ఆవిష్కరిస్తున్న ఆర్‌జేడీ సత్యనారాయణ

వరంగల్ సిటీ, జనవరి 23: పీఆర్‌టీయూ టీఎస్ నూతన డైరీని వరంగల్ ప్రాంతీయ సంచాలకులు (పాఠశాల విద్య) ఆర్‌జేడీ కాటపల్లి సత్యనారాయణ మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆర్‌జేడీ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని, పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి పాటుపడాలన్నారు. పాఠశాలల పరిరక్షణకు పీఆర్‌టీయూ టీఎస్ సంఘం చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం పీఆర్‌టీ యూ టీఎస్ శాఖ బాధ్యులు ఆర్‌జేడీ కార్యాలయ సూపరింటెండెంట్ రంగయ్యనాయుడుకి నూతన డైరీని అందజేశారు. కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లా శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మందుల తిరుపతిరెడ్డి, శ్రీహరి, రవీందర్ రెడ్డి, అబ్దుల్ గఫార్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణచారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే..

బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి రాంచందర్‌రావు

గీసుగొండ, జనవరి 23: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, అందుకే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ జరపడం లేదని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి రాంచందర్ ఆరోపించారు. ధర్మారం వద్ద గల పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కార్యనిర్వాహక సమావేశాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అధ్యక్షత మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథి రాంచందర్ మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీంల అమలులో విఫలమవుతోందన్నారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించేందుకు యువకులు ముందుకు రావాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఫిబ్రవరి 6 చివరి గడువు ఉందన్నారు. అక్టోబరు 2020 కంటే ముందు డిగ్రీ పాసైన వారందరు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ అయోధ్య బాలరాముని దర్శించుకునేందుకు ప్రతి పార్లమెంటు నియోజకవర్గం నుంచి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసిందన్నారు. రైల్వేశాఖకు రూ.1665 చెల్లిస్తే భోజన వసతితో దైవదర్శనం చేసుకునేందుకు బీజేపీ కరసేవకులు తోడ్పాటు అందిస్తారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు, మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, బంగారు శృతి, మాజీ మంత్రి విజయ రామరావు, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, మార్తినేని ధర్మారావు, మొలుగూరి భిక్షపతి, ఎస్సీ, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, హన్మకొండ జిల్లా పార్టీ అధ్యక్షురాలు రావు పద్మ, నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి, డాక్టర్ కాళీప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జీకే రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాంచందర్‌రావు

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి: సీసీఐ



సమావేశంలో ప్రసంగిస్తున్న సుదర్శన్

ఖిలావరంగల్, జనవరి 23: ప్లాస్టిక్ బాటిళ్లలో దగ్గు మందును నిల్వ చేయడం ద్వారా పిల్లలకు క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందని కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రాష్ట్ర అధ్యక్షుడు మొగిళిచర్ల సుదర్శన్ అన్నారు. మంగళవారం శివనగర్‌లోని వినియో గదారుల సంఘాల సమాఖ్య కార్యాలయంలో వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన ఆర్‌ఎంపీ, పీఎంపీలకు నాసిరకం ఔషధాలపై అవగాహన సమావేశాన్ని మురహరి కార్తీక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ బాటిళ్లలో దగ్గు మందు ప్రాణాంతకమని, కొన్నిసార్లు వాటి వాడకం ద్వారా పిల్లల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. నాసిరకం ఔషధాలు, నాసిరకం ప్యాకింగ్‌లను దేశాలు బ్యాన్ చేసిన ప్లాస్టిక్, పీఈటీ(పాలి ఇథైలిన్ తెరెప్తాలేట్) బాటిళ్లలో నింపిన దగ్గు మందు (కాఫ్ సిరప్) చిన్నపిల్లల మరణాలకు కారణమైనా విషయం న్యూఢిల్లీలోని డైరెక్టర్ జనరల్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌కు గత 2023 మేలో రాష్ట్ర వినియోగదారుల ప్రతి నిధులతో కలిసి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై డిసెంబరు 2023లో తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడమైందన్నారు. ప్రధాన నగరాలలో ప్లాస్టిక్ బాటిళ్లలో దగ్గు మందును నిల్వచేసే విధానాన్ని అరికట్టాలన్నారు. ఈ విషయమై వినియోగదారులకు, గ్రామీణ వైద్యులైన పీఎంపీ, ఆర్ ఎంపీలకు వీటి పట్ల అవగాహన, అవేర్‌నేస్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల జిల్లా కమిటీ అధ్యక్షుడు డాక్టర్ రాజేశ్వర్‌రావు, దంత వైద్యుడు డాక్టర్ ఎం.చంద్రకాంత్, గ్రామీణ వైద్యుల కమిటీ బాధ్యులు డాక్టర్ మీర్‌శాకీర్, డాక్టర్ రవిందర్, డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ శ్రీనివాస్, గీసుగొండ మండల వైద్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

'మాతా శిశు మరణాలను తగ్గించాలి'

వరంగల్ కలెక్టరేట్, జనవరి 23: గర్భిణులు ప్రసవ సమయంలో తగిన చికిత్స, వైద్యుల సలహాలు తీసుకోవాలని, దీంతో ప్రమాదకర లక్షణాలను గుర్తించి మాతా శిశు మరణాలను తగ్గించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ అన్నారు. మంగళవారం మేనేజ్‌మెంట్ స్కిల్‌పై హైదరాబాద్‌కు చెందిన అర్మాన్ స్వచ్ఛంద సంస్థ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఏఎన్‌ఎంలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీఎంహెచ్‌వో మాట్లాడుతూ మాత శిశు సంరక్షణ సేవలలో తెలంగాణ రాష్ట్రం మూడో స్థానంలో ఉందని అన్నిజాతీయ కార్యక్రమాల అమలులో జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా సేవలందించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సంతోషిని, డాక్టర్ ఉదయ్‌రాజ్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయ్‌కుమార్, విజయ, మేరీ, నాగరాజు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మామునూరు, జనవరి 23: మామునూరు మాజీ సర్పంచ్ మాచర్ల కుమారస్వామిని మంగళవారం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల కుమారస్వామి రోడ్డు ప్రమాదంలో గాయపడగా, చికిత్స పొందుతూ ఇంట్లో రెస్టు తీసుకుంటున్నారు. రమేష్ వెళ్లి కుమారస్వామిని పరామర్శించారు. కార్యక్రమంలో దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి , 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్, నాయకులు స్పందన్, మల్లయ్య, జగపతి, యాకుబ్ ఖాన్, నజీరోద్దిన్, విక్టోరియా, అనంత్, యాకుబ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

వరి, మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

సంగెం, జనవరి 23 : వరి, మొక్కజొన్న పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు జిల్లా వ్యవసాయ అధికారిణి ఉషాదయాల్ సూచించారు. మంగళవారం నల్లబెల్లి, మొండ్రాయి, పల్లారుగూడ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ఎఫ్ఎస్ఎం ఉమ్మ జిల్లా కన్సల్టెంట్ పిసారంగంతో కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటలను ప్రస్తుతం తెగుళ్ల ఆశించే అవకాశముందని, అధికారుల సూచనలు పాటించాలన్నారు.

మహిళా ఏఈఈకి వేధింపులు

3వ పేజీ తరువాయి

ఎస్ఐ అనిల్ తన బైక్‌పై రోజూ ఫాలో అయ్యేవాడు. ఈనెల 10వ తేదీన ఆమె ఆటోలో తన ఆఫీసుకు వెళ్తుండగా యాక్సిడెంట్‌కు గురైంది. అప్పటి నుంచి ఆమె ఇంటి వద్దనే ఉంటుండగా ఎస్ఐ అనిల్ ఇదే అవకాశంగా భావించాడు. ఇంకా ఎక్కువ స్నేహంగా మాట్లాడి మంచితనం నటించాడు. కొద్ది రోజుల తర్వాత తన ఇంటికి రావాలని, తన చెల్లెలిని పరిచయం చేస్తానని నమ్మించాడు. ఇది నమ్మిన ఆమె ఈ నెల 16న భీమారంలోని ఎస్ఐ ఇంటికి వెళ్లింది. అక్కడ అనిల్ తన చెల్లెలిని బయటకు పంపించి, ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆయన తీరును గమనించిన ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయి, జరిగిన విషయాన్ని భర్తకు తెలిపింది. ఈక్రమంలో ఈనెల 19న ఇద్దరూ ఎస్సై ఇంటికి వెళ్లి నిలదీయగా, మహిళా ఉద్యోగి భర్తపై ఎస్సై అనిల్ దాడికి దిగడమే కాకుండా.. 'ఇద్దరినీ ఇక్కడే చంపేస్తాను, మీది లవ్ మ్యారేజ్.. మీ సంగతి చూస్తాను.. ఇద్దరి ఉద్యోగాలు తీయించేస్తా..'అని దుర్భాషలాడాడు. దీంతో భార్యాభర్తలిద్దరూ ఈనెల 21న సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనిల్‌పై విచారణ జరిపి 448, 504, 323, 506 ఐపీసీ. 3(1) (ఆర్)(ఎస్).3(2)(విఏ)లతోపాటు ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు సీఐ షూకూర్ తెలిపారు. కాగా, అవివాహితుడైన అనిల్ 2020 బ్యాచ్‌కు చెందిన వ్యక్తి. ప్రొబేషన్ పీరియడ్ పూర్తయిన తర్వాత కేయూలో పోస్టింగ్ పొందాడు.

విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి

మామునూరు, జనవరి23: విద్యతోపాటు క్రీడలకూ విద్యార్థులు ప్రాధాన్యం ఇవ్వాలని ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మామునూరు ఫోర్త్ బెటాలియన్‌లో ప్రాంగణంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ టోర్నమెంట్స్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శివప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశం కూడా ఉంటుందని అన్నారు. కృష్ణవేణి పాఠశాలల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఏవో సురేందర్, అసిస్టెంట్ కమాండర్స్ శ్రీనివాస్, రాంబాబు, రిటైర్డ్ పోలీస్ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ జోగిరెడ్డి, పలు పాఠశాల బ్రాంచీల ప్రిన్సిపాల్ కళ్యాణ్‌రామ్, సత్యనారాయణ, శిరీష, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

సన్నూరు ఆలయానికి కౌలు రైతులు సహకరించాలి

రాయపర్తి, జనవరి 23 : మండలంలోని వెంకటేశ్వరపెల్లిలో ఉన్న సన్నూరు శ్రీ స్వయం వక్త వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ఆలయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులు సహకరించాలని దేవాదాయ ధర్మదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ కోరారు. మంగళవారం ఆలయంలో ధర్మకర్తలు, అర్చకులు, పలువురు రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆలయ సమగ్రాభివృద్ధి కోసం రూ. 15 కోట్ల రూపాయాల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. మరింత ఆలయ అభివృద్ధి కోసం ఆలయ భూములను సాగు చేసుకుంటున్న రైతులు కౌలు డబ్బులు చెల్లించాలని ఆయన కోరారు. సుమారు 453 ఎకరాల భూమి ఉందని, వాటిని రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలో మరింత కఠిన నిర్ణయాలు ఉంటాయని, రైతులు అధికారులను సహకరించాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు.

కోటలో గణతంత్ర వేడుకలు: ఆర్డీవో



ఖిలావరంగల్ మధ్యకోటలోని ఖుష్‌మహల్ వద్ద గల గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ఖిలావరంగల్, జనవరి 23: గణతంత్ర వేడుకలను ఖిలావరంగల్ కోటలో నిర్వహించనున్నట్లు వరంగల్ ఆర్డీవో వాసుచంద్ర తెలిపారు. మంగళవారం జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్‌తో కలిసి ఖుష్‌మహల్ గ్రౌండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం, తాగునీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని, స్టేజీ ఏర్పాట్లు, నిరంతరం విద్యుత్, అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచాలని, పోలీస్ బందోబస్తు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వర్ రావు, ఏసీపీ బోనాల కిషన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అబీదలి తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులను అందిపుచ్చుకోవాలి

కేవీకే గృహవిజ్ఞాన పరిశోధకురాలు అరుణజ్యోతి

వర్ధన్నపేట రూరల్, జనవరి 23 : ఆధునిక పద్ధతులను మహిళలు అందిపుచ్చుకుని ఉపాధిలో లాభాలు గడించాలని కృషి విజ్ఞాన్ కేంద్ర గృహ విజ్ఞాన పరిశోధకురాలు డాక్టర్ అరుణ జ్యోతి సూచించారు. మంగళవారం మండలంలోని ఇల్లందలో ఏర్పాటు చేసిన ఎంబ్రాయిడింగ్ సెంటర్లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళల వస్త్రధారణకు అనుగుణంగా ఎంబ్రాయిడింగ్ డిజైన్లు వచ్చాయని, వాటిని ఉపాధి మార్గంగా మార్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.కార్యక్రమంలో ఏవో రాంనర్సయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, మహిళలు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే కవాతుకు ఎంపికైన విద్యార్థి



ఎంపికైన అఖిల

చెన్నారావుపేట, జనవరి 23: మండలంలోని జోజిపేట నారాయణతండాకు చెందిన బానోతు అనిత- ప్రవీణ్‌కుమార్‌ల కుమార్తె అఖిల రిపబ్లిక్ డే ఉత్సవాలకు ఎంపికైంది. అఖిల హన్మకొండలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతోంది. ఢిల్లీలో ఈనెల జనవరి 26న గణతంత్ర దినోత్సవాలల్లో ఎన్‌సీసీలో కవాతుకు ఎంపికైంది. విద్యార్థి ఎంపిక కావటం పట్ల గ్రామస్థులు, విద్యావేత్తలు అభినందించారు.

విద్యార్థులకు చెకుముఖి పోటీ పరీక్షలు

చెన్నారావుపేట, జనవరి 23: మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో చెకుముఖి టాలెంట్ పోటీ పరీక్షలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం అండెం కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్‌పై మరింతగా అవగాహన కల్పించడానికి ఇలాంటి టాలెంట్ పరీక్షలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఈ పరీక్షల్లో ఎంపికైనా విద్యార్థులకు మండల స్థాయిలో పరీక్షలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడి రమేష్‌గౌడ్, జక్కుల జగదీశ్వర్, విష్ణు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ఆందోళన

వర్ధన్నపేట, జనవరి 23: వర్ధన్నపేట మునిసిపాలిటీలో పారిశుధ్య కార్మికులు ఆందోళనకు దిగారు. గడిచిన నాలుగు నెలలుగా వేతనాలు రావడం లేదని మంగళవారం మునిసిపాలిటీ భవనం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. చాలీచాలని జీవితాలో బతుకులు వెల్లదీస్తున్నా తమను అధికారులు పట్టించుకోవడం ఆవేదన వ్యక్తం చేశారు. సేవలను గుర్తించి వెంటనే పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని పారిశుధ్య కార్మికులు డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో కార్మికులు బొంత చంద్రమ్మ, చెన్న ఆనందం, కొండేటి కాంత, పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

నర్సంపేట ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి



ఎమ్మెల్యే మాధవరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు

నర్సంపేట, జనవరి 23 : కాంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీం(సీపీఎస్) రద్దు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యేను తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంపాయిస్ యూనియన్(టీఎస్‌సీపీఎస్‌ఈయూ)డివిజన్ పరిధిలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు కలిసి సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలయ్యేలా సహకారం అందించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ రద్దు విషయం అసెంబ్లీ సమావేశాల్లో కూడా ప్రస్తావనకు వచ్చిందని తాను కూడా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సొనబోయిన రవిచంద్ర, యూనియనన్ నర్సంపేటమండల కమిటీ అధ్యక్షుడు పాత శ్యాం ప్రసాద్, కోశాధికారి గోపాల్‌రావు, చెన్నారావుపేట అధ్యక్షుడు బానోతు వెఎంకన్న, ఖానాపురం అధ్యక్షుడు సుధాకర్, ప్రధానకార్యదర్శి పూనెం సురేందర్, నర్సంపేట మండల కమిటీ ప్రధాన కార్యదర్శి బానోతు నరసింహ, బాధ్యులు 317 జీవో బాధితుల సంఘం రాష్ట్ర బాధ్యులు గొడిశాల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ



మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ

వర్ధన్నపేట, జనవరి 23: సమాజంలో స్త్రీ, పురుషులు సమానమని, వారి మధ్య ఎలాంటి వివక్ష ఉండకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణ పరిధిలోని డీసీ తండాలో గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి గర్భంలో ఉన్న శిశువు ఆడ, మగ అని తెలిపినట్లయితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

అలా చేసిన వారి సర్టిఫికెట్‌ను రద్దు చేసి జైలుకు సైతం పంపించడం జరుగుతుందన్నారు. ఎవరైనా మొదటిసారి చట్టాన్ని ఉల్లంఘిస్తే మూడు సంవత్సరాల జైలు శిక్ష రూ. 10వేల జరిమానా, రెండోసారి చట్టాన్ని ఉల్లంఘిస్తే ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా వెల్ఫేర్ అధికారి శారద మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు మండల పరశురాములు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు, వర్ధన్నపేట సీడీపీవో శ్రీదేవి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డీపీహెచ్ఎన్‌వో జ్ఞానసుందరి, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గత యాసంగి మాదిరిగానే పాకాల సాగునీటి సరఫరా..

నర్సంపేట, జనవరి 23 : ఖానాపురం మండలం పాకాల సరస్సు కింద 2023-24 సంవత్సరానికి గాను యాసంగిలో 18వేల 193 ఎకరాలకు సాగునీటిని అందించడం జరుగుతుందని నీటిపారుదల శాఖ ములుగు సీఈ బి.విజయ్‌భాస్కర్‌రావు మంగళవారం తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టు కింద గత యాసంగి(2022-23)లో 18వేల 193 ఎకరాలకు గాను 1.65 టీ.ఎం.సీ. సాగునీటిని సరఫరా చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సాగునీటిని సరఫరా చేసేందుకు ఈ నెల 13న ఎస్‌సీఐడబ్ల్యూఏఎం కమిటీ సమావేశంలో ప్రతిపాదించడం జరిగిందన్నారు.

ఆ ప్రతిపాదన మేరకే పాఖాల ప్రాజెక్టుకు నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పాకాల ప్రాజెక్టులో ప్రస్తుతం 1.685 టీ.ఎం.సీ. నీటి నిల్వ ఉన్నట్లు ఆయన తెలిపారు. రామప్ప నుంచి గత మూడు రోజులుగా నీటిని ఎత్తిపోయడం జరుగుతున్నదన్నారు. మే నెలలో పంపుహౌస్‌ల మరమ్మతులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ నెలాఖరు వరకే నీటిని పంపింగ్ చేయడం జరుగుతుందని రైతులు గమనించాలని ఆయన కోరారు.

25న మద్ది మేడారం జాతర బహిరంగ వేలం పాట

నల్లబెల్లి, జనవరి 23: మండలంలోని మద్ది మేడారం జాతర వేలం పాట ఈనెల 25వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు జాతర ప్రాంగణం వద్ద ప్రారంభం అవుతుందని జాతర ప్రధాన పూజారులు దురిశెట్టి సమ్మయ్య, నాగరాజులు తెలిపారు. ఈ సందర్భంగా పూజారులు మాట్లాడుతూ.. శ్రీ సమ్మక్క, సారలమ్మ జాతర మద్ది మేడారంలో ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరుగుతుందన్నారు. కావున జాతరలో వివిధ సామాగ్రిని అమ్ముకునేందుకు బహిరంగ వేల పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ వేలం పాటలో నిర్ణయించిన రుసుం కొబ్బరికాయ, బెల్లానికి రూ.10 వేలు, కూల్‌డ్రింక్స్‌కు రూ.10 వేలు, పుట్టువెంట్రుకలకు రూ.5 వేలు, కోళ్ళకు రూ.5 వేలు, లడ్డుపులిహోరకు రూ.2 వేలు, అమ్మవార్ల ఫోటోలకు రూ. ఒకవేయి ఉంటుందన్నారు. కావున ప్రజలు బహిరంగ వేలం పాటలో పాల్గొని నిర్ణయించిన రుసుం చెల్లించి, జాతరలో అమ్ముకొనే హక్కును పొందవచ్చని తెలిపారు. ఈ వేలం పాట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి, జిల్లా దేవాదాయశాఖ పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

వేరుశనగ పంట క్షేత్ర సందర్శన

నెక్కొండ, జనవరి 23 : పంటల సాగులో రైతులు సేంద్రియ ఎరువులను వాడటం వల్ల వాతవరణంలో కాలుష్యం నివారించడంతో పాటు భూసారం దెబ్బతినకుండా ఉంటుందని వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి డీ. ఉషాదయాల్ సూచించారు. మంగళవారం మండలంలోని దీక్షకుంట, సూరుపల్లి, టీకే తండా, చిన్నకొర్పోలు, గ్రామాల్లో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా వేరుశనగ ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎన్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ సారంగం, ఏవో నాగరాజు, ఏఈవో రంజిత్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో రాజకీయాలకు తావులేదు

జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి



నెక్కొండలో గండ్ర జ్యోతిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నెక్కొండ, జనవరి 23 : భూపాలపల్లి నుండి తిరుమలకు చేపట్టిన తన పాద యాత్ర పూర్తి భక్తిభావంతో కూడుకున్నదే తప్పా ఎలాంటి రాజకీయాలకు తావు లేదని వరంగల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. పాద యాత్ర నాలుగో రోజైన మంగళవారం నెక్కొండకు చేరుకుంది. ఈ సందర్భంగా గండ్ర జ్యోతిని నెక్కొండ జడ్పీటీసీ సరోజనహరికిషన్, ఎంపీపీ జాటోతు రమేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భూపాలపల్లిలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం పూరైన వెంటనే కాలినడకన తిరుమలకు వచ్చి ఏడుకొండల వెంకన్న స్వామిని దర్శనం చేసుకుంటానని మొక్కుకోవడం జరిగిందని ఈ క్రమంలో మొక్కులు చెల్లించుకోవడానికే పాద యాత్ర చేపట్టామన్నారు. ఇరవై రోజుల్లో తిరుమల కొండకు చేరుకుంటామన్నారు. తీవ్ర కాళ్ల నొప్పులు ఉన్నందున ఈనెల 24 వరకు నెక్కొండలోనే విశ్రాంతి తీసుకుంటామని చైర్‌పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట జడ్పీటీసీ పత్తినాయక్, మండల నాయకులు దొనికన సారంగపాణి, గుంటుక సోమయ్య, శ్రీరంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం



నూనవత్ శాంత

నల్లబెల్లి, జనవరి 23: మండలంలోని చిన్నతండాకు చెందిన ఓ వివాహిత అదృశ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన నూనవత్ శాంతకు ఇదే తండాకు చెందిన ఖాసీంతో ఐదేళ్ల క్రితం వివాహమైంది. ఇటీవల ఇరువురి మధ్య తరుచుగా గొడవలు జరుగుతుండడంతో శాంత తన తల్లిగారింటి వద్దనే ఉంటోంది. ఈ క్రమంలో ఈనెల 20వ తారీకు రాత్రి నుంచి శాంత కనబడకపోవడంతో గ్రామంలో, బంధువుల ఇండ్లల్లో కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. దీంతో శాంత తల్లి బానోతు వీరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నైనాల నగేష్ తెలిపారు.

చికిత్స పొందుతూ జీపీ వర్కర్ మృతి

దుగ్గొండి, జనవరి23: పురుగుల మందుతాగి చికిత్స పొందుతూ గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ మృతి చెందిన సంఘటన మండలంలోని గిర్నిబావిలో మంగళవారం జరిగింది. ఎస్సై జక్కుల పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం సింగారపు మహేందర్ (38) గిర్నిబావిలోని గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. మద్యానికి బానిసైన అతడు తరచుగా భార్యతో గొడవ పడేవాడు. ఈ క్రమంలో ఈనెల 19న భార్య రమను కొట్టిన అతడు అదే రోజు పురుగుల మందుతాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్సకోసం వరంగల్‌లోని ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై వెల్లడించారు. మహేందర్‌కు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు. అతడి తండ్రి సింగారపు జనార్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వడిచర్ల శ్రీనివాస్ మృతి బాధాకరం

వర్ధన్నపేట రూరల్, జనవరి 23 : ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థాన మాజీ చైర్మన్, నందనం సొసైటీ డైరెక్టర్ వడిచర్ల శ్రీనివాస్ మృతి బాధాకరమని వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు, నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్‌రావులు అన్నారు. మంగళవారం ఐనవోలులోని శ్రీనివాస్ నివాసంలో ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీలకంగా పని చేసి వేలాది మంది కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచాడన్నారు. ఆయన రాజకీయ జీవితం ఎంతో మందికి ఆదర్శమన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

వర్ధన్నపేట, జనవరి 23: ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏఐఎఫ్‌డీవై, ఏఐకేఎఫ్, ఏఐఏడబ్ల్యూఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం తహసీల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు భరోసా కింద ఎకరాకు రూ. 15వేలు రైతుల ఖాతాలో జమ చేసి, రెండు లక్షల రూపాయల రైతుల పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలన్నారు. వరి పంటకు బోనస్‌గా ప్రకటించిన క్వింటాకు రూ. 500 తక్షణమే అమలు చేయాలన్నారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీవై, ఏఐకేఎఫ్, ఏఐఏడబ్ల్యూఎఫ్ నాయకులు రవి, కుమారస్వామి, నాగయ్య, కిరణ్, గణేష్, బిక్షపతి పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి



ధర్మరావుపేటలో వేడుకల్లో పాల్గొన్న యువజన సంఘం సభ్యులు

ఖానాపురం, జనవరి 23: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మండలంలోని ధర్మరావుపేటలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెన్ను శృతి, నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు గాజ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు గాలి కుమారస్వామి, ప్రధానకార్యదర్శి కన్నెబోయిన చిరంజీవి, కోశాధికారి బైరబోయిన కట్టమల్లు, వెంకన్న, రమేష్, రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

● దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలోని జ్యోతిరావుపూలే విద్యాలయంలో మంగళవారం సుభాష్‌చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ కురోజు దేవేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సునిత, బషీర్, కోటి, కిరణ్, సమత, అనిత, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని డిపో ఎదుట ధర్నా



డిపో ఎదుట ధర్నా చేస్తున్న యూఎస్ఎఫ్ఐ నాయకులు

నర్సంపేట టౌన్, జనవరి 23 : నల్లబెల్లి మండలం కొండాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యూఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో మంగళవారం నర్సంపేట ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిపో ఉద్యోగికి అందజేశారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ మాట్లాడుతూ నర్సంపేట నుంచి ఆర్టీసీ బస్సు సర్వీసు నల్లబెల్లి మండలం ఆసరవెల్లి వరకు నడుస్తున్నదని, ఆసరవెల్లి తర్వాత ఉన్నటువంటి కొండాపూర్ గ్రామానికి బస్సు సర్వీసు లేకపోవడంతో ఆ గ్రామ విద్యార్థులు, గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్షన్, రాజు, రామకృష్ణ, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్కమారి కాపు మండల అధ్యక్షుడిగా నర్సింహారెడ్డి



నర్సింహారెడ్డి

దుగ్గొండి, జనవరి23: మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన ఆవుల నర్సింహారెడ్డి మండల లక్కమారి కాపు సంఘం అధ్యక్షుడిగా ఎంపికైయ్యారు. మండల కేంద్రంలో మంగళవారం మండల స్థాయి లక్కమారి కాపు సంఘం సమావేశం నిర్వహించి కమిటీని ఎంపిక చేశారు.

ప్రధాన కార్యదర్శిగా ఎరుకల యుగేందర్, ఉపాధ్యక్షుడిగా అనుముల మల్లారెడ్డి, ఊరటి లింగారెడ్డి, కోశాధికారిగా కొనుకటి లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడిగా ఎడాకుల ఉమామశ్వరెడ్డి, సహాయ కార్యదర్శిగా పొన్నాల ప్రతాప్‌రెడ్డి, గౌరవ సలహాదారుడిగా యార రవి, సభ్యులుగా యార శ్రీనివాస్, కొనుకటి స్వామి, రాజు, రాజేందర్, శోభన్, ఏడాకుల లింగారెడ్డి, ఊరటి రాజిరెడ్డి, సింగిరెడ్డి రాజులు ఎంపికైయ్యారు. ఈసమావేశంలో ఎర్ర సాంబయ్య రాజిరెడ్డి, రాజు, చిన్న మల్లయ్య, పెండ్లి వెంకటేశ్వర్లు, ఏడాకుల రమణారెడ్డి, నాగరాజు, యార మోహన్‌రెడ్డి, పెండ్లి రవి, యార మహేందర్‌లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఏఈఈకి వేధింపులు

3వ పేజీ తరువాయి

ఎస్ఐ అనిల్ తన బైక్‌పై రోజూ ఫాలో అయ్యేవాడు. ఈ నెల 10వ తేదీన ఆమె ఆటోలో తన ఆఫీసుకు వెళ్తుండగా యాక్సిడెంట్‌కు గురైంది.

అప్పటి నుంచి ఆమె ఇంటి వద్దనే ఉంటుండగా ఎస్ఐ అనిల్ ఇదే అవకాశంగా భావించాడు. ఇంకా ఎక్కువ స్నేహంగా మాట్లాడి మంచితనం నటించాడు. కొద్ది రోజుల తర్వాత తన ఇంటికి రావాలని, తన చెల్లెలిని పరిచయం చేస్తానని నమ్మించాడు. ఇది నమ్మిన ఆమె ఈ నెల 16న భీమారంలోని ఎస్ఐ ఇంటికి వెళ్లింది. అక్కడ అనిల్ తన చెల్లెలిని బయటకు పంపించి, ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆయన తీరును గమనించిన ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయి, జరిగిన విషయాన్ని భర్తకు తెలిపింది. ఈ క్రమంలో ఈ నెల 19న ఇద్దరూ ఎస్సై ఇంటికి వెళ్లి నిలదీయగా, మహిళా ఉద్యోగి భర్తపై ఎస్సై అనిల్ దాడికి దిగడమే కాకుండా.. 'ఇద్దరినీ ఇక్కడే చంపేస్తాను, మీది లవ్ మ్యారేజ్.. మీ సంగతి చూస్తాను.. ఇద్దరి ఉద్యోగాలు తీయించేస్తా..' అని దుర్భాషలాడాడు.

దీంతో భార్యాభర్తలిద్దరూ ఈ నెల 21న సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనిల్‌పై విచారణ జరిపి 448, 504, 323, 506 ఐపీసీ. 3(1) (ఆర్)(ఎస్).3(2)(వి ఏ)లతో పాటు ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు సీఐ షూకూర్ తెలిపారు. కాగా, అవివాహితుడైన అనిల్ 2020 బ్యాచ్‌కు చెందిన వ్యక్తి. ప్రొబేషన్ పీరియడ్ పూర్తయిన తర్వాత కేయూలో పోస్టింగ్ పొందాడు.

జిల్లా అధ్యక్షుడిని కలిసిన బీజేపీ శ్రేణులు

నర్సంపేట, జనవరి 23 : బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా మంగళవారం ప్రమాణ స్వీకారం చేసిన గంట రవికుమార్‌ని నర్సంపేటకు చెందిన బీజేపీ నాయకులు కలిసి శాలువాకప్పి సన్మానించి బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిని కలిసిన వారిలో బీజేపీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షుడు బాల్నెజగన్, పార్లమెంట్ కోకన్వీనర్ రాంచందర్‌రెడ్డి, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మల్యాల వినయ్, బీజేవైఎం అధ్యక్షుడు గూడూరు సందీప్, కోమాండ్ల సప్తగిరి, సామల ప్రవీణ్, కూనమల్ల పృధ్వీరాజ్, చిలువేరు అన్వేష్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనానికి నిధులు కేటాయించాలి

వర్ధన్నపేట, జనవరి 23: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ వర్ధన్నపేట మండల కమిటీ నాయకులు భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్డీ. సమీర్, ఇస్లావత్ కళ్యాణ్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విద్యారంగ పటిష్టతకు చర్యలు చేపట్టాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి నిధులు పెంచి విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అభిరామ్, చందు, నరేశ్, లత, మానస, శిరీష తదితరులు పాల్గొన్నారు.